## బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

కార్పొరేషన్, జనవరి 11: కరీంనగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అఫ్రోజ్‌ఖాన్ సతీమణి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు పరామర్శించారు.

## పోస్టర్ ఆవిష్కరణ

గంగాధర, జనవరి 11: కోట్ల నర్సింహుల పల్లిలో వీరభద్రస్వామి వార్షికోత్సవాల పోస్టర్‌ను గురువారం కరీంనగర్‌లోని నివాసంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. నాయకులు రాచమల్ల భాస్కర్, వర్ణ రమణా రెడ్డి, భూంరెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్ రూరల్, జనవరి 11: రామకృష్ణకాలనీలో వోపా ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వోపా నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి, రావుల సత్యనారాయణ, పాలోజు నాగభూషణం, శ్రీరామోజు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT AT KARIMNAGAR**
**A.S. No. 37 OF 2022**

BETWEEN:
**Apa Raju Srinivas Rao** ...Appellant
AND
**Guda Santhosh Reddy** ...Respondent

**NOTICE**

To,
**Guda Santhosh Reddy, S/o. Raji Reddy, age 27 years, occ: Private Employee, R/o. H.No. 8-6-149, Kothirampur locality of Karimnagar town.**

WHEREAS the above named appellant has filed above appeal suit against you in the above mentioned case before this Court. You are hereby required to appear in this court in person or by a pleader duly insructed on the **30-01-2024 at 10-30** AM to defend the case, failing which the said peition will be heard determined in your absence.

**// By Order of Court //**
Sd/- **T. VENUGOPAL,** Advocate
Ganeshnagar, Karimnagar. **Cell: 98491 72397**




**బిల్డింగ్ అమ్మబడును**



★**కరీంనగర్‌లోని కొత్త** యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర|| సెల్: 9848034203.
NTK-317328

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# ఓబన్న పోరాటం భావితరాలకు ఆదర్శం

- కలెక్టర్ పమేలా సత్పతి



తిమ్మాపూర్: రామకృష్ణకాలనీ నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, జనవరి 11: స్వాతంత్ర్య ఉద్యమంలో వడ్డే ఓబన్న చేసిన పోరాటం భావి తరాలకు ఆదర్శమని కలెక్టర్ పమేలా సత్పతి కొనియాడారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం వడ్డెర జాతికి లభించిన అరుదైన గౌరవమన్నారు. కార్యక్రమంలో డీఆర్వో పవన్‌కుమార్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి అనిల్ ప్రకాశ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతుల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు చల్ల రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కొమ్మరాజుల శ్రీనివాస్, నాయకులు ఒర్సు మురళి, భిక్షపతి, వెంకటేశ్, బొంత నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలను సేంద్రియ పద్ధతుల్లో పెంచాలి

తిమ్మాపూర్, జనవరి 11: మొక్కలను సేంద్రియ పద్ధతుల్లో పెంచాలని ఉపాధి హామీ అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. రామకృష్ణకాలనీ, మహాత్మానగర్ గ్రామాల్లో నర్సరీలను గురువారం ఆమె పరిశీలించారు. మొక్కలకు జీవామృతం వాడాలని, సంప్రదాయ పద్ధతుల్లో పెంచాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీలత, తహసీల్దార్ కనకయ్య, అడిషనల్ డీఆర్డీవో సంధ్యారాణి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీవో కిరణ్‌కుమార్, ఏపీవో లలిత, ఈసీ రాజు, టీఏలు హరీశ్, శేఖర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెల్లచెదురుగా బల్దియా రికార్డులు



నగరపాలక సంస్థ కార్యాలయంలో చెల్లచెదురుగా పడేసిన రికార్డులు

కార్పొరేషన్, జనవరి 11: కరీంనగర్ బల్దియా కార్యాలయంలో ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. దీంతో పలు విభాగాలకు సంబంధించి కార్యాలయాలను పక్క గదుల్లోకి తరలించారు. ఇందులో భాగంగా ఆయా విభాగాలకు చెందిన రికార్డులను కూడా తరలించారు. ఈ క్రమంలో సిబ్బంది కొన్ని రికార్డులు కింద పడేశారు. వీటిలో రెవెన్యూ విభాగానికి చెందిన ఇంటి నంబర్లతో కూడిన రికార్డుతో పాటు ఇన్‌వార్డు, అవుట్ వార్డు, ఇతర విభాగాల రికార్డులు కింద పడి కనిపిస్తున్నాయి. వీటిని అలాగే వదిలేయడంతో అవి కనిపించకుండా పోయే ప్రమాదం ఉందని కార్పొరేటర్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి రికార్డులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ‘సీఎమ్మార్’ నెలాఖరులోగా పెట్టాలి

- ఆలస్యమైన మిల్లులను బ్లాక్ లిస్టులో చేర్చుతాం
- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్
- జమ్మికుంట మిల్లుల్లో తనిఖీ



జమ్మికుంటలోని సప్తగిరి మిల్లును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

జమ్మికుంట, జనవరి 11: 2022-23 వానకాలం సీజన్‌కు సంబంధించిన సీఎమ్మార్(కస్టమ్ మిల్లుడ్ రైస్)ను ఈ నెల 31లోగా ప్రభుత్వానికి పెట్టాల్సిందేనని, ఆలస్యమైన మిల్లులను బ్లాక్ లిస్టులో చేర్చుతామని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ హెచ్చరించారు. గురువారం సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, హుజూరాబాద్ ఆర్డీవో రాజుతో కలిసి జమ్మికుంట పట్టణంలోని సీఎమ్మార్ కోటా తీసుకున్న సప్తగిరి, ఇల్లందకుంట మండలంలోని సీతారామ మిల్లుల్లో తనిఖీ చేశారు. ధాన్యాన్ని పరిశీలించారు. వానకాలంలో చేసుకున్న దిగుమతి, ఇప్పటి వరకు ప్రభుత్వానికి పెట్టిన సీఎమ్మార్, తదితర అంశాలను మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఎఫ్‌సీఐ(ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)ని సందర్శించారు. డీఎం రామారావుతో కలిసి సీఎమ్మార్‌కు సంబంధించిన దిగుమతులపై ఆరా తీశారు. గోదాములను పరిశీలించారు. గోదాముల సామర్థ్యం, సీఎమ్మార్ దిగుమతి ఆలస్యం, తదితర అంశాలపై వివరణ కోరారు. సీఎమ్మార్‌ను సెలవు రోజుల్లో కూడా దిగుమతి చేసుకునేందుకు సహకరించాలని కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడుతానని, త్వరగా దిగుమతులు చేసుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో సీఎమ్మార్‌ను అప్పగించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. సీఎమ్మార్ తీసుకున్న మిల్లర్లపై అధికారుల నిఘా పెంచామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు. ఆమె వెంట జమ్మికుంట, హుజూరాబాద్ తహసీల్దార్లు రజిని, విజయ్, సీఎస్ డీటీ వసంత్‌రావు, ఎఫ్ఐ వినోద్‌కుమార్, ఆర్ఐలు తిరుపతి, సంతోష్‌కుమార్, శేఖర్, క్యాసీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కరీంనగర్ రూరల్/ చొప్పదండి, జనవరి 11: కరీంనగర్ మండలం, చొప్పదండి పట్టణంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో గురువారం ఏవోలు సత్యం, వంశీకృష్ణ తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో నిల్వలను పరిశీలించారు.

## ఆర్వోబీ పనులను పరిశీలించిన ఎంపీ

విద్యానగర్, జనవరి 11: తీగలగుట్టపల్లి వద్ద ఆర్వోబీ పనులను గురువారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పరిశీలించారు. ఆర్వోబీ యాక్షన్ ప్లాన్ నివేదిక ఏది?.. పనులు ఎంత వరకు వచ్చాయి?.. పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఎక్కడ? అంటూ ఆరా తీశారు. యాక్షన్ ప్లాన్ నివేదిక లేదని, కాంట్రాక్టర్ రాలేదని అధికారులు చెప్పగా ఆగ్రహం వ్యక్తం చేశారు. భూసేకరణ సమస్య సాకుతో పనులను సాగదీస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, నిర్ణీత గడువులోగా ఆర్వోబీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఉన్నతాధికారులతో కలిసి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆధునీకరణ పనులు పూర్తయ్యాక లోడింగ్ పాయింట్‌ను వేరే చోటుకు మారుస్తామని అధికారులు చెబుతున్నారని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని బండి సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీ లోడింగ్ పాయింట్‌ను అక్కడే ఉంచాలని స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, రైల్వే శాఖ మంత్రి, దక్షిణ మధ్య రైల్వే జీఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జనవరి 11: మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నగరంలోని శిశుగృహలో మేనేజర్, ఆయా పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు భగత్‌నగర్‌లోని బాల రక్ష భవన్‌లో సంప్రదించాలని కోరారు.

## పంటలను పరిశీలించిన ఏడీఏ

హుజూరాబాద్ టౌన్, జనవరి 11: మున్సిపల్ పరిధిలోని ఇప్పలనర్సింగాపూర్‌లో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను గురువారం హుజూరాబాద్ ఏడీఏ సునీత సందర్శించారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఆయిల్‌పామ్ సాగుతో కలిగే లాభాలను వివరించారు. అనంతరం వరి పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో సతీశ్, రైతులు గూడూరి స్వామిరెడ్డి, గూడూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణచౌక్/కలెక్టరేట్, జనవరి 11: భగత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాల్యెండర్‌ను గురువారం సంఘ కార్యాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు సంది అనంతరెడ్డి, గౌరవాధ్యక్షుడు కసిరెడ్డి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, కోశాధికారి సంది జలపతిరెడ్డి, నాయకుడు విద్యాసాగర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉద్యోగులకు క్యాలెండర్లు పంపిణీ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సబిత, సభ్యులు మారుపాక రాజేశ్ భరద్వాజ్, నేరెళ్ల కిషన్, వెలిచాల సుమంత రావు, రాధాకృష్ణారెడ్డి, అజయ్, నారాయణ, కిరణ్‌కుమార్, జియా నరేందర్, విజయలక్ష్మి, నాగరాజు, ప్రవీణ్ రావు, రాజిరెడ్డి, రాధిక, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధనకు పోరాడాలి

తెలంగాణచౌక్, జనవరి 11: బీసీ హక్కుల సాధన కోసం పోరాడాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నగరానికి వచ్చిన ఆయనకు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. బీసీ నాయకులు దబ్బాక రమేశ్, పెంట అజయ్, అశ్విన్, సత్యం పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు



పారమిత పాఠశాలలో సంక్రాంతి వేడుకల్లో చిన్నారులు, వారి తల్లులు



సుభోధి పాఠశాలలో వేడుకల్లో చిన్నారులు



కరీంనగర్ రూరల్: విట్స్‌లో ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న కళాశాల అడిషనల్ డైరెక్టర్, తదితరులు

కమాన్‌చౌరస్తా, జనవరి 11 : జిల్లాలోని విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత, లిటిల్ జీనియస్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల డైరెక్టర్ ప్రసూన-ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బోయవాడలోని శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకలను ఏజీఎం రాజు, ప్రిన్సిపాల్ పద్మజ ప్రారంభించారు. వేడుకల్లో పాఠశాల కో-ఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ సునీల్ కాంత్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, అల్గునూర్‌లోని సుభోధి పాఠశాలలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ బీ రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, జనవరి 11: కరీంనగర్‌లోని మానేరు పాఠశాలలో సంక్రాంతి వేడుకలను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు బోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, జనవరి 11: నగరంలోని వివేకానంద ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల అడిషనల్ డైరెక్టర్ గోవింద రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి, మేచినేని పవన్‌రావు, లక్ష్మణ్, ప్రోగ్రాం ఇన్‌చార్జి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, జనవరి 11: బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో గంగిరెద్దులాట, హరిదాసుల పాటలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానకొండూర్, జనవరి 11: మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గాలిపటాలు ఎగురవేయగా, విద్యార్థినులు తీరొక్క రంగులతో అందమైన రంగవళ్లులను అలంకరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్, జనవరి 11: పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు బోగి మంటలు వేసి, ఉత్సాహంగా నృత్యాలు చేశారు. మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్ పర్సన్ జోష్ నెడుంతుండం, పాఠశాల హెచ్ఎం గీతాషాజు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర, జనవరి 11: బూరుగుపల్లి ప్రాథమిక, మధురానగర్‌లోని సురభి, సాయి విన్నర్స్, లక్ష్మీదేవిపల్లి నరేంద్ర పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హెచ్ఎం లక్ష్మణ్‌కుమార్, పాఠశాల యాజమాన్యాలు మల్లయ్య, వీరేశం, వీరన్సయ్య, రాజేశం, శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, జనవరి 11: ఇందుర్తిలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు అప్పాల సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్, జనవరి 11: వెల్ది జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాపెల్లి శ్రీనివాస్, గంగిపల్లి ఎస్ఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ పరశురాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.



శ్రీచైతన్య పాఠశాలలో పతంగులు ఎగురవేస్తున్న చిన్నారులు



హుజూరాబాద్‌టౌన్: ముందస్తు సంక్రాంతి సంబురాల్లో చిన్నారులు, టీచర్లు

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జనవరి 11: నగరంలోని 11కేవీ ఐబీ ఫీడర్‌లో శుక్రవారం కొత్తగా చార్జింగ్ స్టేషన్ పనులు చేపడుతున్న దృష్ట్యా ఐబీ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా, ఆక్సిస్ బ్యాంక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## వాగేశ్వరిలో ఫ్రెషర్స్ డే హంగామా

తిమ్మాపూర్, జనవరి11: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ‘ఇగ్నైట్’ పేరిట ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ జీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ డీ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెచ్‌వోడీ హరిప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో పాత బట్టల సేకరణ

తిమ్మాపూర్, జనవరి 11: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ‘పాత బట్టల సేకరణ-పంపిణీ’ సెల్‌ను డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఏవో పారువెల్ల రామారావు, ఎన్ఎస్ఎస్ అధికారి మధు, డాక్టర్ సతీశ్‌కుమార్, లైబ్రేరియన్ గొంటి రమేశ్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

## నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

చిగురుమామిడి/ కొత్తపల్లి, జనవరి 11: ముల్కనూర్, ఎలగందుల మోడల్ స్కూళ్లలో 6 నుంచి పదో తరగతిలో ప్రవేశానికి శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్, సరిత గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 6వ తరగతిలో 100, 7 నుంచి 10 తరగతిలో ఖాళీలను బట్టి సీట్లను భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

## పంచాయతీ భవనాలు పూర్తి చేయాలి

కలెక్టరేట్, జనవరి 11: జిల్లాలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజినీర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలోగా ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లుల వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీవో ఎల్ శ్రీలత, జడ్పీ సీఈవో పవన్‌కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాసరావు, అదనపు డీఆర్డీవో సంధ్యారాణి, డివిజనల్ పంచాయతీ అధికారి లత తదితరులు పాల్గొన్నారు.

## తోట నిర్మలాదేవికి అలిశెట్టి పురస్కారం

కమాన్‌చౌరస్తా, జనవరి 11: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు శాశ్వత పురస్కార ప్రదాతగా అందించే అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారం 2024 సంవత్సరానికి గానూ తోట నిర్మలాదేవి ఎంపికయారు. కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో శుక్రవారం నిర్వహించే అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేస్తారు.

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ‘‘ ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా’’ తేది: **22 జనవరి 2024**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | రుణ A/c నం. | వినియోగదారు పేరు | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జగిత్యాల | xxxxxxxxxxxxx5213 | మల్యాల అరుణ | 56745 | 28 డిసెంబర్ 23 | 14.5 | 14.2 |
| 2 | కరీంనగర్ | xxxxxxxxxxxx7518 | మహమ్మద్ మొయిజుద్దీన్ | 58022 | 28 డిసెంబర్ 23 | 14.8 | 14.6 |
| 3 | పెద్దపల్లి | xxxxxxxxxxx0347 | గుమ్మడి హరీష్ | 51618 | 28 డిసెంబర్ 23 | 13.1 | 12.8 |
| 4 | రామగుండం | xxxxxxxxxxxxx5247 | జర్పుల రవీందర్ | 48916 | 25 అక్టోబర్ 23 | 13.07 | 12.8 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30**గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

## భక్తిశ్రద్ధలతో కూడార్తై ఉత్సవం

ఇల్లందకుంట/హుజూరాబాద్ టౌన్, జనవరి 11: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం కూడార్తై ఉత్సవం (అమ్మవారి నోము) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గోదారంగనాథులకు అర్చకుడు శేషం రామాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఈవో సుధాకర్, అర్చకుడు వంశీధరాచార్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. హుజూరాబాద్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవికి 108 గంగాళాలతో పాయసాన్నం నివేదన చేశారు.

## ఆర్థిక సాయం అందజేత

హుజూరాబాద్‌టౌన్, జనవరి11: తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బోర్నపల్లికి చెందిన బీఆర్ఎస్ 14వ వార్డు అధ్యక్షుడు గంట మధుకర్‌కు గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (తాప్రా)కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో దాతలు పెన్షనర్స్ సంఘ నాయకుడు కొరకండ్ల రాజేందర్, జ్యోతీబాపూలే జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు ఖలీద్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు విశేష స్పందన

కమాన్‌చౌరస్తా, జనవరి 11: జిల్లా కేంద్రంలోని వాణీనికేతన్ ఎంబీఏ కళాశాల, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన వచ్చింది. ఈ మేళాకు 10 కంపెనీల ప్రతినిధుల హాజరై ఇంటర్వ్యూ చేయగా 56 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఐ దీపిక తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 11: జిల్లా కేంద్రంలోని మాస్క్ ఫిలిం ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అందించే బాలరత్న అవార్డ్స్-2024కు సంబంధించిన పోస్టర్‌ను గురువారం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మాస్క్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షుడు భూనాథాచారి, చిట్టిమల్ల సాయి చైతన్య, వంగల శ్రీధర్, కట్ట జగన్, శ్రీనివాస్, ప్రభు, నటులు ఉదయ్ కుమార్, శ్రీనివాస్, సుభాష్, మెహర్, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీల సమావేశం

తిమ్మాపూర్ రూరల్, జనవరి 11: కొత్తపల్లి గ్రామంలో గురువారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభద్ర, అంగన్‌వాడీ టీచర్ అరుంధతి, ఆశ కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర, జనవరి 11: మధురానగర్, గట్టుభూత్కూర్, చెర్లపల్లి(ఎన్) గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇక్కడ సర్పంచులు వేముల లావణ్య, కంకణాల విజేందర్‌రెడ్డి, పొట్టల కనకయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమాదేవి, రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉన్నారు.

## జాతీయ యువజనోత్సవాలకు వలంటీరు ఎంపిక

కమాన్‌చౌరస్తా, జనవరి 11: మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ యువజనోత్సవాలకు నగరంలోని ఎస్సారార్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీరు సురేశ్ కుమార్ ఎంపికయ్యాడు. విద్యార్థితో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వరప్రసాద్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, అధ్యాపకులు సురేశ్ కుమార్, చంద్రమౌళి, డీడీ నాయుడు, డాక్టర్ కే శారద అభినందించారు.

## నుస్తులాపూర్‌లో ప్రీమియర్ లీగ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రావుల రమేశ్

తిమ్మాపూర్, జనవరి 11: నుస్తులాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ రావుల రమేశ్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువతకు సంక్రాంతి సందర్భంగా క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నూనె సురేశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

జమ్మికుంట, జనవరి 11: మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీకి సంబంధించిన ప్రభుత్వ స్థలం (సర్వే నంబర్ 688)ను అదే వార్డుకు చెందిన కౌన్సిలర్ శ్రీపతి నరేశ్ ఆక్రమించుకుని, అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆరోపిస్తూ, మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్‌రెడ్డి గురువారం స్థానిక తెలంగాణ చౌక్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం కలకలం రేపింది. ఈ స్థలాన్ని కాపాడాలని గతంలో మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, కలెక్టర్, ఆర్డీఎమ్మె, తదితర అధికారులకు రవిచందర్‌రెడ్డి వినతి పత్రాలు అందించారు. అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో దీక్షకు దిగారు. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగంలో దిగిన కమిషనర్ శ్రీనివాస్, ఎక్స్‌కవేటర్ సహాయంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. సదరు స్థలం మున్సిపల్ స్వాధీనం చేసుకున్నట్లు బోర్డు పెట్టారు. స్థానిక నాయకులు రవిచందర్‌కు నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు.

## బస్సుల కోసం ప్రయాణికుల ఇక్కట్లు

తెలంగాణచౌక్, జనవరి 11: సంక్రాంతికి విద్యాసంస్థలకు సెలవులివ్వడంతో గురువారం కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. బస్సులు సరిపడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అభినందన

కమాన్‌చౌరస్తా, జనవరి 11: నార్కందలోని అటల్ బిహారీ వాజ్‌పేయి పర్వతారోహణ సంస్థలో శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లను వీసీ ప్రొఫసర్ సంకశాల మల్లేశ్ అభినందించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మనోహర్, రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జైలు

రాంనగర్, జనవరి 11: తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరుపరుచగా ఏడుగురికి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మహ్మద్ సర్వర్ తెలిపారు. ఇందులో ఒకరికి 10 రోజులు, ఒకరికి 5 రోజులు, ఐదుగురికి 3 రోజుల జైలుతో పాటు జరిమానా రూ.15,500 విధించారు. మరో 22 మందికి రూ. 35,000 జరిమానాతో సరిపెట్టారు.